RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 267, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 01 - జనవరి - 2026 , వెల రూ.5/-




# గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి

- ★ కాలుష్యరహిత మహానగరంగా హైదరాబాద్
- ★ కోర్ అర్బన్ ప్రాంతం పూర్తిగా ప్రక్షాళన: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ★ ప్లాస్టిక్‌పై నిషేధం.. డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీలు
- ★ రోడ్లపై గుంతలు, చెత్త కనిపించడానికి వీల్లేదు
- ★ జోనల్ కమిషనర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో ఉండాలి..
- ★ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలి
- ★ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలపై సీఎం సమీక్ష



హైదరాబాద్: రాష్ట్ర రాజధాని మహానగరాన్ని పూర్తి కాలుష్య రహితంగా మార్చడంలో భాగంగా ప్లాస్టిక్‌ను నిషేధించడంతో పాటు డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాలను (ఈవీలు) ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రహదారులపై గుంతలు, చెత్త ఎట్టి పరిస్థితుల్లోనూ కనిపించడానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి వీలుగా సమూల ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించినట్లు చెప్పారు. పరిపాలనను పట్టాలెక్కించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని, అందుకు అధికారులు కష్టపడి పనిచేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మిగతా..2లో

## జపాన్‌ను వెనక్కి నెట్టిన భారత్.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే!



2030 నాటికి జర్మనీని వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరే అవకాశం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి

2లో



2లో

## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్‌గా భారత్

- దేశంలో 1.46 లక్షల కిలోమీటర్లకు చేరిన జాతీయ రహదారులు
- 2014తో పోలిస్తే ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణంలో భారీ వృద్ధి
- ప్రమాద బాధితులకు దేశవ్యాప్తంగా ఉచిత వైద్య సాయం అమలు
- క్షతగాత్రులను ఆదుకునే వారికి రూ.25 వేల రివార్డు పెంపు

## మూడు కార్పొరేషన్లు పక్కా

- పరోక్షంగా అధికారులకు తెలియజేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసీ నదికి దక్షిణాన ఉన్న నాలుగు జోన్లు, నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ జోన్లు




- కొత్త నగరపాలక సంస్థలు ఏర్పాటయ్యే వరకు కేటాయించిన జోన్ల పరిధిలో పరిపాలనను పర్యవేక్షించాలి

**జోన్లవారీగా డివిజన్ల సంఖ్య..**

| జీహెచ్‌ఎంసీ పరిధిలో.. | |
|---|---|
| శంషాబాద్ | 17 |
| రాజేంద్రనగర్ | 29 |
| చార్మినార్ | 25 |
| ఖైరతాబాద్ | 25 |
| గోల్కొండ | 26 |
| సికింద్రాబాద్ | 28 |
| **సైబరాబాద్..** | |
| కూకట్‌పల్లి | 23 |
| శేరిలింగంపల్లి | 26 |
| కుత్బుల్లాపూర్ | 27 |
| **మల్కాజిగిరి..** | |
| మల్కాజిగిరి | 26 |
| ఎల్బీనగర్ | 24 |
| ఉప్పల్ | 24 |

హైదరాబాద్: ముత్యాల నగరం ఫిబ్రవరి మూడో వారానికల్లా మూడు నగరపాలక సంస్థలుగా ఆవిర్భవించబోతోంది. అందుకు తగ్గట్టే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించింది. మిగతా..2లో

## స్టీల్ దిగుమతులపై భారత్ టారిఫ్‌లు

చైనా విషయంలో భారత్ మరో కీలక నిర్ణయం



2లో

చైనా నుంచి వచ్చే ఉక్కు(స్టీల్) ఉత్పత్తులపై భారత్ సుంకాలు

మూడేళ్ల పాటు ఈ సుంకాలు కొనసాగుతాయని భారత్ స్పష్టం



2లో

## ఇకపై వాదనలకు 'టైం' లిమిట్!

- గంటల తరబడి వాదనలకు ఫుల్‌స్టాప్
- కోర్టు సమయం ఆదా, వేగవంతమైన న్యాయమే లక్ష్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాలతో సర్క్యులర్

# అమిత్‌షా @ మమత

- మేం వచ్చాక పిట్టనైనా రానివ్వం: అమిత్‌షా
- ఉగ్రదాడుల్ని ఆపలేని షా రాజీనామా చేయాలి: మమత





- చొరబాటుదారులకు మమత దన్ను
- కేంద్రానికి భూమి ఇవ్వక కంచె వేయలేకపోతున్నాం

కోల్‌కతా: ఎన్నికల్లో లబ్ధి పొందడానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ బంగ్లాదేశీల చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. దీనివల్ల గత కొన్నేళ్లలో రాష్ట్రంలో జనాభా కూర్పు ప్రమాదకర రీతిలో మారిపోతోందని చెప్పారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం కోల్‌కతాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చొరబాట్లపై బెంగాల్ ప్రజల్లోనూ కలవరం ఉందని, 2026 ఎన్నికల్లో 2/3వ వంతు ఆధిక్యంతో భాజపా అధికారంలోకి వచ్చి ఈ బెడదకు అడ్డుకట్ట వేస్తుందని చెప్పారు. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, మిగతా..2లో




# ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్నాం

**కొత్త ఏడాది మీకందరికీ మంచి జరగాలి: ఏపీ సీఎం చంద్రబాబు**

నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్

తమ ప్రభుత్వం ఇప్పటి వరకూ 50వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసినట్లు వెల్లడి




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, పింఛను సొమ్మును లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ఒకరోజు ముందుగా అందజేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఇప్పటివరకు పింఛన్ల కోసం రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛన్లు అందించేందుకు రూ.2743 కోట్లను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, నూతన సంవత్సర శుభ సందర్భంగా డిసెంబర్ 31వ తేదీనే ఇళ్ల వద్ద పింఛన్లు పంపిణీ చేసే ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛన్ల పంపిణీ తమ ప్రభుత్వానికి ఎంతో సంతృప్తినిచ్చే



2లో

## తెలంగాణలో 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

- కొత్త ఏడాదిలో ప్రకటన వెలువడే అవకాశం
- రెండేళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులు
- సిబ్బందిపై పనిభారం తగ్గించేందుకు ప్రభుత్వ నిర్ణయం



# గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి

మొదటి పేజి తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు.

చెరువులు కాపాడుకోవాలి

'సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన చేపడుతున్నాం. జోనల్ కమిషనర్లు జనవరి నుంచి ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీదే. రోడ్లపై ఎక్కడా చెత్త, గుంతలు ఉండకూడదు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. వీటితో పాటు చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు జనవరి నుంచి నాలాల్లో పూడికతీత పనులు మొదలు పెట్టాలి.

యాక్టివిటీ జోన్స్‌గా పెద్ద చెరువులు

12 జోన్లలోని చెరువులు, కుంటలు, నాలాలను పూర్తిగా మ్యాపింగ్ చేయాలి. ఆక్రమణలను తొలగించి వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. పెద్ద చెరువులను గుర్తించి వాటిని పునరుద్ధరించి యాక్టివిటీ జోన్స్‌గా అభివృద్ధి చేయాలి. నెలకు 3 రోజులు పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి.

వీధి దీపాలన్నీ వెలగాలి

నగరంలో ఏ ప్రాంతం అంధకారంలో ఉండడానికి వీల్లేదు. వీధి దీపాలు సరిపడా ఉండడమే కాదు.. అవి వెలిగేలా చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టాలి. ప్రతి పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ (చెత్త తొలగింపు) డ్రైవ్ నిర్వహించాలి. సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వీలైనంత త్వరగా స్పందించాలి. రాబోయే ఐదేళ్లకు కార్యాచరణను రూపొందించుకుని ముందుకు వెళ్లాలి. కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లతో నిత్యం సంబంధాలు, సమాచార వ్యవస్థ కలిగి ఉండాలి. క్యూర్ ఏరియాలోని ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారు. అందరూ కలిసి పనిచేస్తేనే నగర భవిష్యత్తు బాగుంటుంది..' అని ముఖ్యమంత్రి అన్నారు.

ఆహార భద్రతపై నిర్లక్ష్యం వద్దు..

'క్యూర్ పరిధిలోని హోటళ్లలో ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాలకు అందుబాటులో ఉన్న స్థలాన్ని కేటాయించి సొంత భవనాలు నిర్మించాలి. నెలకోసారి జోనల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహిస్తా..' అని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ అశోక్‌రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జోనల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

మొదటి పేజి తరువాయి

గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో 2023లో 548 పాజిటివ్ కేసులు రాగా, 2024లో 514, ఈ ఏడాది ఇప్పటివరకు 491 వరకు నమోదయ్యాయి. అక్కడ వ్యాధి ఉద్ధృతికి మూలాలపై వైద్యారోగ్య, అనుబంధ శాఖలు దృష్టి సారించలేదన్న విమర్శలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలోనూ 2023లో 276, 2024లో 184, ఈ ఏడాది 99 కేసులు బయటపడ్డాయి. ఈ ఏడాది కేసుల తీవ్రతలో కాకినాడ (198), విశాఖపట్నం (158) జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆసుపత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాల మీదకు వస్తోంది. పరిసరాల అపరిశుభ్రత, జాగ్రత్తలపై అవగాహన లేమి సమస్యగా మారుతున్నాయి.

అధ్యయనం దిశగా అడుగులు

శుభ్రత లేమి, తేమ ఉన్న పొదలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) సంచారం ఎక్కువ. ఇది కొత్తగా పుట్టుకొచ్చిన కీటకం కాదని, ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నా.. కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదు కావడం కలవరపెడుతోంది. వ్యాధి పూర్వాపరాలపై లోతుగా అధ్యయనానికి, బ్యాక్టీరియాలో రకాలు గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఏటా ఏదో ఒక వ్యాధి, ప్రజారోగ్యానికి సవాలు విసిరే సమస్యలు వెలుగు చూస్తున్నందున వైద్య రంగంలో పలు విభాగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులుగా నియమించి వారి సూచనలతో పరిస్థితిని చక్కదిద్దుతోంది. తాజాగా అంటువ్యాధుల కట్టడికి జాతీయ వైద్యసంస్థలు, కీలక రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది.

# అమిత్‌షా - మమత

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, చొరబాటుదారుల్ని తరిమికొట్టడమే ప్రధాన ఎజెండాగా నిలుస్తుందని తెలిపారు. "బెంగాల్ ప్రభుత్వం భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోంది. ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో లేని సమస్య ఇక్కడే ఎందుకు ఉందో మమత సమాధానమివ్వాలి. మేం అధికారంలోకి వచ్చాక చొరబాటుదారుల్ని కాదు కదా.. పక్షుల్ని కూడా రానివ్వనంత దృఢంగా దానిని నిర్మిస్తాం. చొరబాట్ల సమస్య యావద్దేశానిది. దీనివల్ల మన సంస్కృతి-సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయి. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలుతున్నాయి. ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడింది. భాజపాను గెలిపిస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పిస్తుంది" అని హామీ ఇచ్చారు.

దుశ్శాసనుడు వచ్చారు: మమత

అమిత్ షా వ్యాఖ్యలపై మమత ఘాటుగా స్పందించారు. ఆయనను దుశ్శాసనుడితో పోల్చారు. దేశంలో ఉగ్రదాడుల్ని ఆపలేకపోయినందుకు ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సరిహద్దులో కంచె ఏర్పాటుకు భూమి ఇవ్వడం లేదన్న వ్యాఖ్యలను తోసిపుచ్చారు. బంకురాలో ఒక సభలో ఆమె పాల్గొని అమిత్ షాపై నిప్పులు చెరిగారు. 'శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బెంగాల్‌కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుర్యోధన, దుశ్శాసనులిద్దరూ కనిపిస్తారు. బెంగాల్ నుంచే ఆక్రమణదారులు వస్తున్నారా? కశ్మీర్లో లేరా? పహల్గాంలో దాడులు చేసింది ఎవరు? ఎర్రకోట ఉగ్రదాడి వెనుక ఎవరున్నారు? బెంగాల్‌నే ఆడిపోసుకుంటారెందుకు?' అని ప్రశ్నించారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో జరుగుతున్న అతిపెద్ద కుంభకోణమే 'ఓటర్ల జాబితా ముమ్మర సవరణ' (ఎస్ఐఆర్) అని ఆరోపించారు. చట్టబద్ధమైన ఓటర్లలో ఒక్కరి పేరును జాబితా నుంచి తొలగించినా దిల్లీలోని ఈసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. "ఎస్ఐఆర్ పేరుతో రాష్ట్ర ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీని కారణంగా ఇప్పటికే 60 మంది మృతిచెందారు. పత్రాల పరిశీలన కోసం వృద్ధులను పిలుస్తున్నారు. ఇలాంటి వేధింపులను ప్రజలు సహించరు. పశ్చిమబెంగాల్‌లో భాజపా అధికారంలోకి రావడానికి వారు అనుమతించరు" అని ఆమె పేర్కొన్నారు.

# మూడు కార్పొరేషన్లు పక్కా

మొదటి పేజి తరువాయి

జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరి 10వరకు ఉండటంతో.. నగరపాలక సంస్థల ఏర్పాటు ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిందని, పాలకమండలి గడువు పూర్తవగానే మూడు మహా నగరాలు ఏర్పాటవుతాయనే విషయంపై సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఆయన వ్యాఖ్యలను పరిశీలిస్తే.. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో మూసీ నదికి దక్షిణాన ఉన్న నాలుగు జోన్లు, నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ జోన్లు ఉంటాయి. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్లతో గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీసీఎంసీ), మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్లతో గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(జీఎంఎంసీ) ఏర్పాటవుతాయని అంచనా వేస్తున్నారు. అందులో భాగంగానే.. రాష్ట్ర ప్రభుత్వం కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్లకు సృజనను, మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్లకు వినయ్ కృష్ణారెడ్డిని అదనపు కమిషనర్లుగా నియమించింది. వారు ప్రస్తుత కమిషనర్ ఆర్వీ.కర్ణన్ ఆధ్వర్యంలో.. కొత్త నగరపాలక సంస్థలు ఏర్పాటయ్యే వరకు కేటాయించిన జోన్ల పరిధిలో పరిపాలనను పర్యవేక్షించాల్సి ఉంటుంది.

150 డివిజన్లతో జీహెచ్ఎంసీ: ప్రభుత్వం మొదట మూసీ అవతల ప్రాంతాలతో జీహెచ్ఎంసీ ఏర్పాటుకు యోచించింది. ఆ ప్రాంతాలనుంచి సరైన ఆదాయం ఉండదని, ప్రధాన నగరాన్ని రెండుగా విభజిస్తే రాజకీయంగానూ సమస్యలొస్తాయనే అంశాలు చర్చకు రావడంతో.. స్వల్ప మార్పులతో నూతన నగరపాలక సంస్థలకు తుదిరూపు ఇచ్చినట్లు సమాచారం.

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరపున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## మందులకు కూడా లొంగని డెడ్లీ ఫంగస్... గతంలో కంటే ప్రాణాంతకం!

ఢిల్లీ: భారతీయ పరిశోధకుల నేతృత్వంలో జరిగిన ఓ తాజా అధ్యయనం ఆరోగ్య రంగంలో ఆందోళనకర విషయాలను వెల్లడించింది. డ్రగ్ రెసిస్టెంట్ (మందులకు లొంగని) ఫంగల్ జాతి 'కాండిడా ఆరిస్' ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందని, ఇది గతంలో కంటే ప్రాణాంతకంగా మారుతోందని హెచ్చరించింది. ఢిల్లీలోని వల్లభ్‌భాయ్ పటేల్ చెస్ట్ ఇన్‌స్టిట్యూట్, అమెరికాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈ ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మందిపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధకులు తెలిపారు. దీని తీవ్రత ఎంతలా ఉందంటే.. యాంటీ ఫంగల్ చికిత్స అందించినప్పటికీ మరణాల రేటు 50 శాతానికి పైగా ఉంటోందని పేర్కొన్నారు. ఇది బహుళ ఔషధాలను తట్టుకునే శక్తిని కలిగి ఉండటం వైద్యులను కలవరపెడుతోంది. కాండిడా ఆరిస్ మానవ చర్మంపై ఎక్కువ కాలం జీవించి ఉండగలదని, అక్కడి నుంచి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందని నిపుణులు వివరించారు. ఇది ఈస్ట్ నుంచి ఫిలమెంట్‌గా రూపం మార్చుకోవడం, కణాల సమూహాలను ఏర్పరచుకోవడం వంటి కణ స్థాయి వ్యూహాలతో మనుగడ సాగిస్తోందని 'మైక్రోబయాలజీ అండ్ మాలిక్యులర్ బయాలజీ రివ్యూస్' జర్నల్‌లో ప్రచురితమైన నివేదిక పేర్కొంది. చర్మంపై, అలాగే నిర్జీవ ప్రదేశాలపై కూడా ఇది గమ్ లాగా అతుక్కుపోతుందని తెలిపారు. దీనివల్ల ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి ఇతరులకు ఈ ఫంగస్ సులభంగా వ్యాపించే ముప్పు ఉందని హెచ్చరించారు. మరోవైపు, సాధారణ ల్యాబ్ పరీక్షల్లో ఈ ఫంగస్‌ను గుర్తించడం కష్టమని, తరచుగా దీనిని వేరే ఈస్ట్‌గా పొరబడే అవకాశం ఉందని, దీనివల్ల చికిత్స ఆలస్యమవుతోందని పరిశోధకులు వివరించారు. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కొత్త రకం యాంటీ ఫంగల్ మందులు, మెరుగైన వ్యాక్సిన్లు, అధునాతన డయాగ్నస్టిక్ పరీక్షలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.

## జనవరి 1 నుంచి అమలుకానున్న ఆర్థిక మార్పులివే..!

ఢిల్లీ: మరో రెండు రోజుల్లో 2025 సంవత్సరం ముగిసి, 2026 కొత్త సంవత్సరం ప్రారంభం కాబోతోంది. జనవరి 1 నుంచి సామాన్యుడి జేబుపై, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలపై, రైతుల సంక్షేమ పథకాలపై ప్రభావం చూపే అనేక కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. బ్యాంకింగ్, పన్ను విధానాలు, గ్యాస్ ధరలు వంటి అంశాల్లో వస్తున్న ఈ మార్పులను ప్రజలు గమనించాల్సి ఉంది.

పాన్-ఆధార్ అనుసంధానం కీలకం

ప్రధానంగా పాన్-ఆధార్ అనుసంధానం అత్యంత కీలకం కానుంది. ఇప్పటికీ వీటిని లింక్ చేయని వారి బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ అయ్యే ప్రమాదం ఉంది. బ్యాంకింగ్ సేవలు, పన్ను రిఫండ్లు నిలిచిపోకుండా ఉండాలంటే తక్షణం ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సిందే. ఇక, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్తగా, 2025 డిసెంబర్ 31తో 7వ వేతన సంఘం గడువు ముగియనుండటంతో జనవరి 1 నుంచి 8వ వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ఉద్యోగులు, పెన్షనర్ల వేతనాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

క్రెడిట్ స్కోర్ అప్డేట్

బ్యాంకింగ్ రంగంలో మరో ప్రధాన మార్పు క్రెడిట్ స్కోర్ అప్డేట్. ఇప్పటివరకు 15 రోజులకోసారి జరిగే ఈ ప్రక్రియ, ఇకపై ప్రతి వారం జరగనుంది. దీనివల్ల లోన్ రీపేమెంట్లలో ఏ చిన్న జాప్యం జరిగినా వెంటనే క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం పడుతుంది. పీఎం కిసాన్ పథకంలో కొత్తగా చేరే రైతులకు 'ఫార్మర్ ఐడీ' తప్పనిసరి చేశారు. జనవరి 1 నుంచి కొత్త దరఖాస్తుదారులు ఈ డిజిటల్ ఐడీ ద్వారానే రూ.6,000 సాయం పొందేందుకు అర్హత సాధిస్తారు.

యూపీఐ లావాదేవీలు, సిమ్ వెరిఫికేషన్ నిబంధనలు మరింత కఠినతరం

వీటితో పాటు 2026 జనవరి నుంచి వచ్చే కొత్త ఐటీఆర్ ఫారాల్లో బ్యాంకింగ్, ఖర్చుల వివరాలు ప్రీ-ఫిల్ అయి రానున్నాయి. అలాగే, ప్రతి నెల మొదటి తేదీన జరిగే ఎల్‌పీజీ, విమాన ఇంధన ధరల సవరణ కూడా జరగనుంది. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు యూపీఐ లావాదేవీలు, సిమ్ వెరిఫికేషన్ నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నారు. ఆర్బీఐ కొత్త నిబంధనల ప్రకారం కో-లెండింగ్ విధానంలోనూ మార్పులు రానున్నాయి.

## భారత్-పాక్ ఉద్రిక్తతలను మేమే తగ్గించాం.. చైనా సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తర్వాత ఇప్పుడు చైనా కూడా భారత్-పాకిస్థాన్ మధ్య శాంతి స్థాపన క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను (ఆపరేషన్ సిందూర్) తగ్గించడంలో తాము మధ్యవర్తిత్వం వహించామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజింగ్‌లో జరిగిన అంతర్జాతీయ సంబంధాల సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మయన్మార్, ఇరాన్ అణు సమస్యలతో పాటు భారత్-పాక్ ఉద్రిక్తతలను కూడా చైనా చొరవతోనే పరిష్కరించామని పేర్కొన్నారు. "మేము నిష్పక్షపాతంగా వ్యవహరించి, సమస్య మూలాలను అడ్రస్ చేశాం" అని వాంగ్ యీ చెప్పుకొచ్చారు. అయితే, భారత్ మాత్రం మూడో పక్షం జోక్యాన్ని ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంది. మే 7న ప్రారంభమైన సైనిక ఘర్షణలు మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మధ్య జరిగిన ఫోన్ చర్చల ద్వారానే సద్దుమణిగాయని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. ఇందులో ఇతర దేశాల ప్రమేయం ఏమీ లేదని భారత విదేశాంగ శాఖ గతంలోనే స్పష్టం చేసింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఒకవైపు శాంతి గురించి మాట్లాడుతున్న చైనా.. మరోవైపు ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు భారీగా సైనిక సాయం అందించింది. పాక్ ఆయుధాల్లో 81 శాతం చైనా నుంచే వెళుతున్నాయి. శత్రువును దెబ్బకొట్టేందుకు పాక్‌ను ఒక ఆయుధంగా చైనా వాడుకుందని భారత ఆర్మీ అధికారులు విమర్శించారు. మరోవైపు భారత్‌తో సంబంధాలు మెరుగుపడుతున్నాయని వాంగ్ యీ వ్యాఖ్యానించారు. ఆగస్టులో టియాంజిన్‌లో జరిగిన ఎస్సీవో సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే అమెరికా సుంకాల యుద్ధం ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీస్తోందని, అయినప్పటికీ అమెరికాతో చర్చల ద్వారా ముందుకు వెళతామని ఆయన పేర్కొన్నారు.

## కౌశలంతో 2026లో ఉద్యోగమస్తు

అమరావతి: మీరు ఇంజినీరింగ్ పూర్తిచేసి జాబ్ కోసం చూస్తున్నారా? అయితే మీకోసం ఒక గుడ్ న్యూస్. వచ్చే నాలుగు నెలల్లో మీకు జాబ్ వచ్చే అవకాశం ఉంది. మీరు చేసుకోవాల్సింది జస్ట్ రిజిస్ట్రేషన్ మాత్రమే. ఇలా చేస్తే ప్రైవేటు కంపెనీలు తమ అవసరాలకు సరిపడా స్కిల్స్ ఉన్నవారిని అందులోంచి ఎంపిక చేసుకుంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనికోసం కౌశలం పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. మరి ఇందులో ఎలా రిజిస్టర్ కావాలో ఇక్కడ తెలుసుకోండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిగ్రీలను పూర్తిచేసిన వారు, ఇంజినీరింగ్ పూర్తిచేసిన వారు, నిరుద్యోగులు, ఒకవేళ ఉద్యోగం చేస్తున్నా.. అర్హతకు తగని వృత్తిలో ఉన్నవారిని ఏపీ ఐటీ శాఖ గుర్తించింది. వీరందరూ కలిసి 24 లక్షల మంది ఉన్నారు. ఈ వివరాలన్నీ ఆర్టీజీఎస్‌లోని డేటాలేక్ ద్వారా సేకరించి, క్షేత్రస్థాయిలో అధికారులు ఇప్పటికే పరిశీలించారు. వీరితో పాటు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను కూడా ఒకే వేదిక మీదకు తీసుకవచ్చారు. ఇందుకోసం అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు, జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా 'కౌశలం' పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. కౌశలం పోర్టల్ లో ఉద్యోగాలు కల్పించే కంపెనీలు, నైపుణ్య శిక్షణ ఇచ్చే సంస్థలు, టెస్టింగ్ ఏజెన్సీలు, అభ్యర్థులు ఉంటారు. దీని కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

అందరికి లాగిన్ ఐడీ..

పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసిన వారికి ఒక లాగిన్ ఐడీని కల్పిస్తారు. లాగిన్ కాగానే మీ వివరాలు పూర్తిగా ఇవ్వాల్సి ఉంటుంది. అభ్యర్థుల టాలెంట్ ను జాబ్స్ ఇచ్చే సంస్థలకు అందించేలా ఒక ఎగ్జామ్ పెడతారు. వాటిలో వచ్చిన పర్సెంటేజ్ ఆధారంగా మీకు గ్రేడింగ్ ఇస్తారు. మీ గ్రేడ్ ఆధారంగా కంపెనీలు మీకు ప్రాధాన్యత ఇవ్వాలా లేదా అనేది నిర్ణయించుకుంటాయి. దీని ద్వారా మీకు ఏ రంగంలో ఉద్యోగాలు రావొచ్చు? దానికి కావాల్సిన నైపుణ్యాలేంటి? ఇందుకోసం ఎలాంటి సర్టిఫికెట్ కోర్సులు చేయాలి? తదితర వివరాలు ఆయా వ్యక్తుల ఇన్‌బాక్స్‌లో కనిపిస్తాయి.

సంక్రాంతి తర్వాత జాబ్ ఫెయిర్..

కౌశలంపై ప్రచారానికి జనవరి మొదటి వారంలో ప్రారంభిస్తామని ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తెలియజేశారు. మెట్రో సిటీలైన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పుణే, దిల్లీ నగరాల్లో దీనిపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పిస్తామని తెలిపారు. పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత 'ఐటీ జాబ్ ఫెయిర్' నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కౌశలం డేటాబేస్‌లోని అభ్యర్థులకు ఈ ఫెయిర్‌లోనే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించవచ్చు. అర్హులకు అక్కడికక్కడే ఉద్యోగాలు ఆఫర్ చేయొచ్చు.

త్వరలో కాలేజీలలో కూడా

కౌశలం పోర్టల్ లో రాష్ట్రంలోని అన్ని కాలేజీలను చేర్చాలని అధికారులు భావిస్తున్నారు. డిగ్రీ చివరి ఏడాది, బీటెక్ మూడో, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పోర్టల్ ద్వారా తాజా సమాచారం అందుతుంది. వారు గ్రాడ్యుయేషన్ పూర్తై జాబ్ మార్కెట్‌కు వెళ్లేలోగా.. నేర్చుకోవాల్సిన కోర్సులేంటి? వచ్చే ఏడాదిలో ఏఏ రంగాల్లో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉండొచ్చన్న సమాచారం విద్యార్థులు, ప్రొఫెసర్లు, కళాశాలల యాజమాన్యాలకు అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ కూడా ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నారు.

## జపాన్‌ను వెనక్కి నెట్టిన భారత్.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే!

ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ వేదికపై సరికొత్త రికార్డు సృష్టించింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ప్రస్తుతం భారత స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) విలువ 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలపై విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇదే జోరు కొనసాగితే 2030 నాటికి జర్మనీని కూడా అధిగమించి.. అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలుస్తుందని తెలిపింది. దశాబ్దం చివరి నాటికి భారత జీడీపీ 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని పదిలపరుచుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రియల్ జీడీపీ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసింది. అంతకుముందు త్రైమాసికంలో ఇది 7.8 శాతంగా ఉండగా, ఇప్పుడు మరింత వేగం పుంజుకుంది. గడచిన ఆరు త్రైమాసికాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు కావడం విశేషం. ప్రపంచ వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకుని నిలబడిందని ప్రభుత్వం పేర్కొంది. దేశీయంగా ప్రైవేట్ వినియోగం గణనీయంగా పెరగడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని తెలిపింది. భారత ఎకానమీపై మూడీస్, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థలు సానుకూలత వ్యక్తం చేశాయి. వినియోగదారుల డిమాండ్ బలంగా ఉందంటూ 'ఫిచ్' రేటింగ్స్ సంస్థ 2026 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను 7.4 శాతానికి పెంచగా, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) 2025 అంచనాను 7.2 శాతానికి సవరించింది. మరోవైపు దేశంలో ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని, నిరుద్యోగ రేటు తగ్గుముఖం పట్టిందని గణాంకాలు చెబుతున్నాయి. ఎగుమతులు మెరుగుపడటంతో పాటు వాణిజ్య రంగానికి రుణాల పంపిణీ బాగుండటం ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తోంది.

## స్టీల్ దిగుమతులపై భారత్ టారిఫ్‌లు

ఢిల్లీ: చైనా విషయంలో భారత్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. చైనా నుంచి వచ్చే ఉక్కు(స్టీల్) ఉత్పత్తులపై భారత్ సుంకాలు విధించింది. మూడేళ్ల పాటు ఈ సుంకాలు కొనసాగుతాయని భారత్ స్పష్టం చేసింది. అయితే, చైనా నుండి వచ్చే ఎగుమతుల పెరుగుదలను నియంత్రించే లక్ష్యంతో భారత్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. చైనా నుండి వచ్చే ఎగుమతుల పెరుగుదలను నియంత్రించే లక్ష్యంతో(సేఫ్ గార్డు డ్యూటీ) భారత్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఇందులో భాగంగా భారత్.. చైనాపై మొదటి సంవత్సరంలో సుంకాన్ని 12 శాతంగా నిర్ణయించగా.. రెండో సంవత్సరంలో 11.5 శాతానికి తగ్గించనున్నారు. అలాగే, మూడో సంవత్సరంలో 11%కి తగ్గిస్తున్నట్టు మంగళవారం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, ప్రపంచంలో రెండో అతిపెద్ద ముడి ఉక్కు ఉత్పత్తిదారు అయిన భారత్.. చైనా నుండి తక్కువ ధరకే ఉక్కు దిగుమతులను చేసుకుంటోంది. దీంతో, పెద్ద మొత్తంలో చైనా నుంచి ఉక్కు వస్తున్న కారణంగా దేశీయ ఉక్కు తయారీదారులపై ఒత్తిడి పెరిగింది. పైగా చైనా నుంచి వస్తున్న స్టీల్ నాసిరకంగా ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా.. చౌక దిగుమతులు, నాసిరకం ఉత్పత్తుల కారణంగా దేశీయ ఉక్కు పరిశ్రమ దెబ్బతినకూడదని మంత్రిత్వ శాఖ పదేపదే చెబుతోంది. ఇటీవల, ఆకస్మికంగా దిగుమతుల్లో గణనీయమైన పెరుగుదల ఉండటం దేశీయ కంపెనీలపై ప్రభావం చూపించింది. దీంతో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ మూడేళ్ల సుంకాన్ని సిఫార్సు చేసింది. ఈ క్రమంలో సుంకాలను విధించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. కాగా, ఇండియన్ స్టెయిన్‌లెస్ స్టీల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఈ సమస్యను ముందుగానే ఎత్తి చూపింది. ఆగస్టు 2025లో చౌక ఉక్కు దిగుమతులపై యాంటీ-డంపింగ్ సుంకాలను విధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్‌కు ఒక పిటిషన్ దాఖలు చేసింది.

## 2 వారాల్లో 3వ హత్య

ఢాకా: మొహమ్మద్ యూనుస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వ ఏలుబడిలో హిందువులకు రక్షణ కరువైందన్న వాదనలకు మరింత బలం చేకూరేలా మరో హిందువు హత్యోదంతం తాజాగా వెలుగుచూసింది. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు మెమిన్‌సింగ్ జిల్లాలోని మెహ్రాబారీ ప్రాంతంలోని సుల్తానా స్వెటర్స్ లిమిటెడ్ వస్త్ర పరిశ్రమ వద్ద సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే 42 ఏళ్ల బజేంద్ర బిశ్వాస్ హత్యకు గురయ్యారు. తోటి సెక్యూరిటీ గార్డ్ అయిన 29 ఏళ్ల నోమన్ మియా తన సర్వీస్ షాట్‌గన్‌తో కాల్చిచంపాడు. అయితే ఉద్దేశపూర్వకంగా అతడిని హత్యచేయలేదని మియా చెప్పారు. "పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ సరదాగా గన్‌ను బిశ్వాస్ వైపు గురిపెట్టా. వేలు పొరపాటున ట్రిగ్గర్‌కు తగిలి గన్ పేలింది. దీంతో బుల్లెట్ గాయంతో అతడు కూలబడితే వెంటనే భలూకా ఉపజిల్లా ఆస్పత్రిలో చేర్పించాం"అని మియా వివరించారు. అయితే విషయం తెల్సి పోలీసులు వెంటనే మియాను అరెస్ట్‌చేశారు. ఉద్దేశపూర్వకంగానే హత్యచేశాడని విపక్ష పార్టీలు, హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశాన్ని వీడాక బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు ఎక్కువయ్యాయి. దైవదూషణ ఆరోపణలపై డిసెంబర్ 18న ఫ్యాక్టరీ కార్మికుడైన హిందువు దీపూ చంద్రదాస్‌ను స్థానికులు కొట్టిచంపారు. బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ అమృత్ మొండల్ అనే మరో హిందువునూ చంపేశారు.

## తెలంగాణలో 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. సుమారు 14 వేల స్టయిపెండరీ క్యాడెట్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఇతర యూనిఫామ్ సర్వీసుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. డీజీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నాయని, నూతన సంవత్సర కానుకగా అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు మూడు విడతలుగా (2016, 2018, 2022) పోలీసు నియామకాలు జరిగాయి. అయితే 2023 నుంచి రిక్రూట్‌మెంట్‌లో జాప్యం జరుగుతుండటంతో ప్రభుత్వంపై నిరుద్యోగులు ఒత్తిడి తెస్తున్నారు. లక్షలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోతుందన్న ఆందోళనలో ఉన్న తరుణంలో డీజీపీ ప్రకటన వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. శాఖలో ఏటా పదవీ విరమణలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతుండటం, కొత్తగా సిబ్బంది తోడవకపోవడంతో ప్రస్తుతం ఉన్న పోలీసులపై పనిభారం రెట్టింపైంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు ఇస్తేనే సిబ్బంది సంఖ్య సమతుల్యంగా ఉంటుందని పోలీసు సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది కొరతను అధిగమించి, క్షేత్రస్థాయిలో పనితీరును మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఇకపై వాదనలకు 'టైం' లిమిట్!

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. కోర్టుల్లో కేసుల విచారణ సమయంలో న్యాయవాదులు గంటల తరబడి వాదనలు వినిపించే సంప్రదాయానికి స్వస్తి పలకనుంది. కోర్టు విలువైన సమయాన్ని ఆదా చేయడంతో పాటు, సామాన్యుడికి సత్వర న్యాయం అందించే దిశగా సుప్రీంకోర్టు సరికొత్త విధానాన్ని (ఎస్ఓపీ) అమల్లోకి తెచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాల మేరకు కీలక సర్క్యులర్ జారీ అయింది. దీని ప్రకారం.. ఇకపై న్యాయవాదులు తమ వాదనలను నిర్ణీత సమయంలోపే ముగించాల్సి ఉంటుంది. ముందస్తు ప్రణాళిక వల్ల రోజుకు ఎక్కువ కేసులను విచారించే వీలుంటుందని, తద్వారా పెండింగ్ భారం తగ్గి సత్వర న్యాయం సాధ్యమవుతుందని సుప్రీంకోర్టు భావిస్తోంది. కొత్త నిబంధనలు ఇవే..

1. ముందుగానే టైం చెప్పాలి:

కేసు విచారణకు హాజరయ్యే సీనియర్ న్యాయవాదులు తాము వాదనలు వినిపించడానికి ఎంత సమయం తీసుకుంటారో ముందే స్పష్టం చేయాలి. విచారణ తేదీకి కనీసం ఒక రోజు ముందుగా సుప్రీంకోర్టు ఆన్‌లైన్ అప్పియరెన్స్ పోర్టల్ ద్వారా ఈ వివరాలను నమోదు చేయాలి.

2. ఐదు పేజీల నోట్స్ తప్పనిసరి:

కేవలం మౌఖిక వాదనలే కాకుండా.. విచారణకు మూడు రోజుల ముందే న్యాయవాదులు తమ వాదనలకు సంబంధించిన సంక్షిప్త లిఖితపూర్వక నోట్స్ సమర్పించాలి. ఇది ఐదు పేజీలకు మించకూడదు. అడ్వకేట్ ఆన్ రికార్డ్ ద్వారా గానీ, నోడల్ కౌన్సిల్ ద్వారా గానీ వీటిని ఫైల్ చేయాలి. అలాగే ప్రతివాదులకు కూడా ఈ కాపీని అందజేయాలి.

3. గడువులోపే ముగించాలి:

తాము ముందుగా నిర్ణయించుకున్న లేదా కోర్టు కేటాయించిన సమయంలోపే లాయర్లు తమ వాదనలను కచ్చితంగా ముగించాలి. అనవసర సాగదీతకు తావివ్వకుండా చూడాలి.

## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్‌గా భారత్

ఢిల్లీ: గత 11 ఏళ్లలో భారతదేశం మౌలిక సదుపాయాల కల్పనలో, ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణలో సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల పొడవు 1,46,560 కిలోమీటర్లకు చేరడంతో, అమెరికా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారత్ అవతరించింది. 2014లో 91,287 కిలోమీటర్లుగా ఉన్న జాతీయ రహదారులు, 2025 నాటికి ఏకంగా 61 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం అమెరికా జాతీయ రహదారుల నెట్ వర్క్ విషయంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా భారత్ మాల పరియోజన వంటి పథకాల ద్వారా భారత్ లో హైవేల రూపురేఖలు మారిపోయాయి. 2014లో కేవలం 93 కిలోమీటర్లుగా ఉన్న యాక్సెస్-కంట్రోల్డ్ హైస్పీడ్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్ వేలు ప్రస్తుతం 3,052 కిలోమీటర్లకు పెరిగాయి. అలాగే నాలుగు లేన్ల రహదారులు 18 వేల కిలోమీటర్ల నుంచి 43,512 కిలోమీటర్లకు రెట్టింపయ్యాయి. రాబోయే మూడేళ్లలో మరో రూ.8.3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. సామాన్య ప్రజలకు ఊరటనిచ్చేలా భద్రతా ప్రమాణాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రోడ్డు ప్రమాద బాధితులకు 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ స్కీమ్' ద్వారా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే ప్రమాద సమయంలో సాయం చేసే వారికి (గుడ్ సమారిటన్) ఇచ్చే పారితోషికాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచారు. రవాణా రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు 2026 జనవరిలో పబ్లిక్ ఇన్విట్ ను తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. హైడ్రోజన్ ట్రక్కుల ప్రయోగాలు, ఫాస్టాగ్ ఆధారిత టోలింగ్ వంటి ఆధునిక సాంకేతికతతో భారత రవాణా రంగం కొత్త పుంతలు తొక్కుతోంది.

## శ్రీ ఆదర్శలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



చింతకాని, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 2025 కు వీడ్కోలు చెబుతూ 2026 కు స్వాగతం పలికారు. ఈ సందరరేగా పాఠశాలలో అందమైన ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయనీలు పార్వతి, త్రివేణి, నాగదుర్గ, చందన, జాన్సీ, సుజిత, ఆదిలక్ష్మి, సుజాత, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరగాలి
### పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
### ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల కలియతిరిగి అభివ ృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు తగ్గుదల వచ్చిందని అసంత ృప్తి





వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంపై ప్రశ్నించారు. విద్యార్థుల నమోదు, పాఠశాల అభివ ృద్ధి పనులపై ద ృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లను పాఠశాల ను సందర్శిస్తూ, పాఠశాల అభివ ృద్ధి కి చర్యలు చెప్పట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రహరీ గోడ, అభివ ృద్ధి పనులు వేగవంతం చేయాలని, రెండు నెలల్లో తిరిగి పాఠశాల సందర్శిస్తానని, అన్ని పనులు పూర్తి అవ్వాలని మంత్రి అన్నారు. ఈ సందరరేగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పిఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, కల్లూరు మండల విద్యాధికారిణి నివేదిత, తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## వైద్యులు సమయ పాలన పాటించాలి

### గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని / రామగుండం, డిసెంబర్-31, నేటిశుభోదయ: వైద్యులు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం (రామగుండం)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా



తనిఖీ చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,... గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వైద్యులు సమయ పాలన పాటిస్తూ విధులకు తప్పకుండా హాజరుకావాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జనరల్ ఆసుపత్రి లోని క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్ లు క ృపాబాయి, రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో విరమణ తప్పనిసరి

### పెద్దపల్లి డిఐఈఓ కల్పన



మంథని, డిసెంబర్-31, నేటిశుభోదయ : ఉద్యోగుల జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరిని పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పనా అన్నారు. బుధవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం పదవి విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా మాట్లాడుతూ సయ్యద్ సలీం 30 సంవత్సరాలకి పైగా ఉపాధ్యాయ, అధ్యాపక



జీవితంలో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో నిలవడానికి కారణమయ్యారన్నారు. విధుల్లో అందరితో సరదాగా ఉంటూనే విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిని క్రమశిక్షణలో పెట్టడంలో ముందుంటారన్నారు. తమతో ఎన్నో ఏళ్ళుగా కలిసి పనిచేసిన సలీం సార్ తమ విధుల నుండి దూరం అవుతున్న బాధ ఎంతో ఉంటుందని ఆయన తన శేష జీవితాన్ని ఆనందోత్సవాలతో కుటుంబల మధ్య గడపాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ స్థాయి నుంచి కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసే నేడు పదవీ విరమణ పొందిన సయ్యద్ సలీం సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డిఐఈఓ , ప్రిన్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రవీందర్ రెడ్డి, మంచిర్యాల డి ఐ ఈ ఓ అంజయ్య, జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపళ్ళు కే రామచంద్ర రెడ్డి, సంజీవయ్య, రవీందర్ రెడ్డి, విశ్వ ప్రసాద్, సుధాకర్, ఉష, రిటైర్డ్ ప్రిన్సిపళ్ళు అంబరీష్, లయాకలీ , పెద్ద సంఖ్యలో పూర్వ , ప్రస్తుత విద్యార్థులలో పాటు అభిమానులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు.....

### తిరుమలాయ పాలెం ఎస్సై కూచిపూడి జగదీష్



తిరుమలాయపాలెం డిసెంబర్ 31 (నేటి శుభోదయ): నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా గడపండి తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 తేదీన విస్త ృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు సందరరేగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు, వినియోగిస్తే ఉపేక్షించేది లేదని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుపడితే వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ హెచ్చరించడం జరిగింది.

## గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
### కల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: గ్రామాల సర్వతోముఖాభివ ృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో



పర్యటించి పలు అభివ ృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామక ృష?పురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందరరేగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

### ప్రజా సంక్షేమమే పరమావధి : మాజీ ఎంపీ నామ



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలకు హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, విజయాలు, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన కష్టాలు, సవాళ్లు కొత్త సంవత్సరంలో తొలగిపోయి, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని పేర్కొన్నారు. రైతులకు పంటలు సమ ృద్ధిగా పండాలని, కష్టానికి తగిన గిట్టుబాటు ధరలు లభించాలని, ఈ ఏడాది అయినా యూరియా కొరత సమస్యలు పూర్తిగా తొలగాలని నామ ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడాలని, వారి కలలు సాకారం కావాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజ లో ఉండాలని, వారి భద్రత, గౌరవం కాపాడబడాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతానని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం బాధాకరమని తెలిపారు. కనీసం ఈ ఏడాది అయినా ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని భగవంతున్ని నామ ప్రార్థించారు.

## యూరియా రైతులకు సంపూర?ంగా అందించండి

### జాయింట్ కలెక్టర్ కు వామ పక్ష రైతు సంఘాలు వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతులు వ్యవసాయ పనులు వదిలి యూరియా కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బంది పడుతున్న రైతులకు సంపూర?ంగా యూరియా అందజేయాలని వామపక్ష రైతు సంఘాలు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం లో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి తెలంగాణ వ్యాప్తంగా యూరియా సరఫరా చేయటంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమను అవలంబిస్తుందని వారు ఆరోపించారు వ్యవసాయ రంగాన్ని దివాలా దించేందుకు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కుట్ర చేస్తుందని వారు విమర్శించారు. ఒకపక్కన ఎరువులు ధరలు పెంచి మరో పక్కనే యూరియా కొరతను స ృష్టించి తెలంగాణ రైతాంగాన్ని తీవ్రమైన ఇబ్బందులు పెట్టడం ప్రధాన మంత్రిమోడీ మూర?త్వపు పాలన సాగించడం దురద ృష్టకరమని వారు విమర్శించారు తక్షణమే యూరియా కొరతకు నివారించేందుకు రైతులకు ఇబ్బంది లేకుండా గ్రామ గ్రామాన అందించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకొని రైతులుకు అందుబాటులో యూరియాను సరఫరా చేయాలని వారు జాయింట్ కలెక్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ కే మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఆనంద ఉత్సవాలతో న్యూ ఇయర్ వేడుకలు

### స్మార్ట్ కిడ్జ్ క్యాలెండర్స్ ను ఆవిష్కరించిన
### పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చిన్నారులు కొత్త ఏడాదికి సుస్వాగతం పలుకుతూ, న ృత్యాలు చేస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య న్యూ ఇయర్ కేక్ ని కట్ చేసి చిన్నారులకు తినిపించారు. విద్యార్థులు తమ మిత్రులకు మిఠాయిలు పంచుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. కేరింతలు కొడుతూ, స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. అనంతరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు క ృష? చైతన్య ఆవిష్కరించారు. విద్యార్థుల





ఫోటోలతో, పాఠశాల కార్యక్రమాలతో కూడిన ఈ క్యాలెండర్ ప్రత్యేకతను సంతరించుకోగా క్యాలెండర్ ను, గ్రీటింగ్ కార్డులను విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ అందజేశారు. ఈ సందరరేగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు క ృష? చైతన్య మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభాలు అందించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరారు. చదువుల్లోనే కాకుండా క్రీడా, సాంస్క ృతిక, వైజ్ఞానిక అంశాల్లోనూ నూతన సంవత్సరంలో ఘనవిజయాలు సాధించి పాఠశాలకి,జిల్లాకి ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గోడ గడియారాలు పంపిణీ





వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 3 వ వార్డు సంత బజార్ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గోడ గడియారాల ను వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో పంపిణీ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,వైరా మార్కెట్ యార్డ్ చైర్మన్ బోళ్ళ గంగారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, మరియు వైరా నియోజకవర్గం యూత్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దప్రోలు లక్ష్మయ్య వీరంశెట్టి సీతారాములు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ. .వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీఅధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద్ నాయకత్వంలో వైరా మున్సిపాలిటీ 3 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫోటో ఉన్న గోడ గడియారాలు ను నూతన సంవత్సర సందరరేగా వార్డు ప్రజలకు గిఫ్ట్



ఇవ్వడం జరిగిందనిఈ సందరరేగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ప్రత్యేకమైన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు... ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్స రవి వైరా కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ ఉపాధ్యక్షులు లిఏదునూరి శ్రీను (బుజ్జి ) కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదునూరి కోటయ్య వీరంశెట్టి సీతారాములు కొల్లు రమేష్ తోటకూర వీరబాబు వైరా టౌన్ నాయకులు తోటకూర గోపి మడక భద్రాచలం మూడుముంతల గోపి చింతల మాధవరావు మూడుముంతల సతీష్ చిలక నాగరాజు ఏదునూరి విజయ్ తెల్లగారపు శ్రీను ఏదునూరి వెంకటేశ్వర్లు వాంకుడోతూ భిక్యా, , కాంగ్రెస్ పార్టీమహిళానాయకురాలు మూడు ముంతల రమణ ఏదునూరి సీత భవాని అరుణ లక్ష్మి శాంతి ఉమా తదితర గార్లు పాల్గొన్నారు....

## ఊరేగింపు సినిమా సహా నిర్మాత నటుడు డివిఎస్ నారాయణ కన్నుమూత



వైరా నేటి శుభోదయ: ఊరేగింపు సినిమా సహనిర్మాత రంగస్థలం కళాకారులు నటుడు వైరాకు చెందిన దార్న వెంకట సత్యనారాయణ (77) బుధవారం ఉదయం 6 గంటలకు హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు డివిఎస్ నారాయణ వైరా గ్రామంలో పుణ్య దంపతులైన రామయ్య సీతమ్మలకు జన్మించారు వీరికి భార్య ఆరుగురు అమ్మాయిలు ఉన్నారు రంగస్థలం నటులుగా పేరెన్నిక గన్న నటులు ప్రయోక్త దర్శకులు ఖమ్మం నగరంలో నిర్మించిన ఊరేగింపు సినిమా నిర్మాత బాబు మోహన్ అన్నపూర?ల వంటి సినీ కళాకారులతో ఎన్నో నాటకాలలో పాత్రలు పోషించిన ఉత్తమ నటులు డివి ఎస్ నారాయణ వీరు ఏక్ దిన్ కా సుల్తాన్ హాస్య నాటికను 125 ప్రదర్శనలు తులసీ తీర్థం 50 ప్రదర్శనలు ఒక దీపం వెలిగింది సాంఘిక నాటికను 30 ప్రదర్శనలు ఇచ్చి ప్రజల అభిమానాన్ని చోరగున్న సీనియర్ రంగస్థలం నటులు జిల్లాలో కళాకారులు స్నేహితులు ముద్దుగా డివిఎస్ అని పిలుస్తుంటారు. ఒక దీపం వెలిగింది నాటికను ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు సాతులూరి సంపత్ కుమార్ అసోసియేషన్ స్థాపించి





వీరు పరీక్ష ఇంటర్వ్యూ తెరవెనుక కుక్క వశీకరణం మొదలైన సాంఘిక నాటకాల్లో కళాకారులుగా జీవించారు.వైరాలో అనేక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. ఆగస్టులో ఖమ్మంలో నెల వెన్నెల కార్యక్రమాల్లో ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్క ృతిక సంస్థ వారు ఘనంగా సన్మానించి జిల్లా కలెక్టర్ చే అవార్డును అందజేశారు ఖమ్మం జిల్లాలో ఆణిముత్యం లాంటి కళాకారుడిగా గుర్తింపు పొందిన సీనియర్ కళాకారులు డివిఎస్ నారాయణ మ ృతి చెందటం పట్ల నాటక రంగానికి తీరని లోటు జరిగిందని తోటి కళాకారులు డాక్టర్ నాగబత్తిని రవి షేక్ సొందుహెబ్ దాసరాజు కుటుంబరావు కట్టా క ృషా?ర్జునురావ్ ఏడు నూతల బుచ్చి రామారావు నాగబత్తిని భాస్కరరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు సంపసాల వరదరాజు షేక్ పాషా చెరుకుమల్లి వెంకటేశ్వరరావు చల్లా క ృషా?రావు సూతకాని ప్రేమ్చంద్ బొర్రా రాజశేఖర్ సూతకాని జైపాల్ పెనుగొండ రామారావు బొర్రా గోవిందరావు దార్నా రాజశేఖర్ కట్ల రంగారావు మేడ ప్రసాద్ సూతకాని శ్రీకాంత్ నాయుడు సత్యనారాయణ నూతి వెంకటస్వామి నూతి సత్యనారాయణ ఐలూరి జగన్ మోహన్ రెడ్డి తల్లపురెడ్డి గోపాలక ృషా?రెడ్డి మాదినేని లక్ష్మణరావు మాదినేని దుర్గప్రసాద్ వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాదరావు మిట్టపల్లి సత్యంబాబు పెద్ద ప్రోలు లక్ష్మయ్య లగడపాటి ప్రసాద్ పెరుగు గోపాలక ృష? తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## గుర్తుతెలియని అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 31బీనేటి శుభోదయ : మాచర్ల పట్టణంలోని 25 వ వార్డు నూరు మసీదు దగ్గర అనగా జండా చెట్టు దగ్గర ఉన్నటువంటి మసీద్ దగ్గర 10 సంవత్సరాలు నుండి ఒక అనాధ వ ృద్ధుడు బిక్షాటన చేస్తూ మసీదు దగ్గరే ఉండేవాడు .స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి , మరియు మసీదుకి వెళ్లే భక్తులు ఆ అనాధ వ ృద్ధునికి నిత్యము ఆహారం అందిస్తూ ఉండేవారూ ,అయితే మంగళవారం రాత్రి ఆ అనాధ వ ృద్ధుడు అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని గుర్తించిన ఆ మసీదు లోని నమాజ్ కి వెళ్లేటువంటి భక్తులు ఆ విషయాన్ని మెట్టు గోవింద రెడ్డికి తెలియజేయగా మెట్టు గోవిందరెడ్డి వెంటనే వచ్చి ఆ అనాధ శవం విషయాన్ని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ గారికి తెలియజేశారు. అనంతరం పట్టణ సీఐ వెంకటరమణ గారు అక్కడ అందరిని విచారించి అంత్యక్రియలు నిర్వహించవలసిందిగా మెట్టు గోవిందరెడ్డిని కోరగా ఆయన వెంటనే స్పందించి తమ సభ్యులతో బుధవారం ఉదయాన్నే 7 గంటలకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భరేగా మెట్టు గోవింద





రెడ్డి మాట్లాడుతూ మానవసేవయే ,మాధవసేవ అన్న స్వామి వివేకానంద సూర్తితో మాచర్ల పట్టణము మరియు తదితర గ్రామాలలోని అనాధ శవాలకు గత 5 సంవత్సరాల నుండి అనగా కరోనా సమయం నుండి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ అంత్యక్రియలు నిర్వహించిన విషయాన్ని తెలుసుకున్న పట్టణ ప్రజలు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ సభ్యులు వినయ్, అజయ్ క ృష? ,గురవయ్య , మరియు ఆర్థిక సహాయం చేసిన వారు పి. హరిబాబు, ఏ .చంద్రయ్య ఎం .పాపిరెడ్డి ,జి. ప్రసాదు జి.ప్రభావతి ,మహిమ సిల్క్ షోరూమ్ వెంకటేశ్వర్లు , బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండి..!

### లక్షల కోట్లతో ఏపీ సర్వతోముఖాభివృద్ధి..! సైకోలకేం తెలుసు సుపరిపాలన..? మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి




మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 31బీనేటి శుభోదయ: కూటమి ప్రభుత్వంలో అభివ ృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి మాదిరిగా పరుగులు పెడుతుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉదాటించారు. బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి 18 నెలల పాలనలో రాష్ట్రం అన్నీ రంగాల్లో ప్రగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 26 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారని ఆయన వెల్లడించారు. విశాఖపట్టణం కేంద్రంగా టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్ వంటి ఐటీ కంపెనీలు తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ పోషించిన కీలక పాత్ర శ్లాఘనీయమన్నారు.

### సూపర్ సిక్స్ సూపర్ హిట్ తో సుపరిపాలన..!

సూపర్ సిక్స్ పథకాల అమలులో సూపర్ హిట్ టాక్ తో కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలను అందింస్తోందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. దాదాపు రూ.70 వేల కోట్లు ఖర్చు చేసి, సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. పెన్షన్ల కోసమే ఈ 18 నెలల పాలనలో రూ.51 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ.1200 కోట్లు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం, తల్లికి వందనం పథకం ద్వారా రూ. 10 వేల, 90 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 6 వేల, 310 కోట్లు, దీపం - 2 పథకం ద్వారా ఉచిత సిలిండర్లకు 2 వేల 6 కోట్లు ఖర్చు చేయడం చరిత్ర లేదని ఆయన వెల్లడించారు. అలానే మత్స్యకార భరోసా కి 250 కోట్లు, ఆటోవాలాలకి 436 కోట్లు, ఇమామ్‌లు, మౌజమ్‌ల గౌరవ వేతనాల కోసం రూ.135 కోట్లు, పాస్టర్ల గౌరవ వేతనానికి రూ.81 కోట్లు, హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం అందజేస్తున్నామన్నారు. 205 అన్నక్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు 7 కోట్లకు పైగా ప్రజలకు రూ. 5కే భోజనం అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలానే ఒక్క సంతకంతో మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేయడం రికార్డు అని కొనియాడారు. 5,757 కానిస్టేబుల్ నియామకాలు పూర్తి చేశామన్నారు.

### సైకోలకేం తెలుసు సుపరిపాలన..?

జగన్మోహన్ రెడ్డి లాంటి సైకోలుకేం తెలుసు సుపరిపాలన అని జూలకంటి ఎద్దేవా చేశారు. గంగమ్మ తల్లి జాతరలో రప్పా.. రప్పా అంటూ వైసిపి మూకలు చేస్తున్న చేష్టలు ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాజధాని రైతులు, మహిళలను వైసీపీ నేతలు అవమానిస్తున్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చున్న జగన్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. పిపిపి విధానంలో పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు వస్తుంటే వాటిని అడ్డుకుంటూ.., జగన్ విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నాయకులు కుటుంబాలకు జూలకంటి పరామర్శ..!



మాచర్ల: మాచర్ల ఆర్సి ఇంచార్జ్ డిసెంబర్ 31: నేటి శుభోదయ: పట్టణంలో వేరువేరు



కారణాలతో మృతి చెందిన టిడిపి నాయకుల



కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. 29వ వార్డులోని 65వ కో - బూత్ ఇంచార్జ్, టిడిపి నాయకులు అలీ తండ్రి నజీర్ అనారోగ్యంతో మ ృతిచెందగా.., ఆయన మ ృత దేహానికి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఆ తర్వాత స్థానిక పిడబ్ల్యుడి కాలనీలో టిడిపి నాయకులు కొండూరు లెనిన్ బాబు మరణించగా.., ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల పురపాలకసంఘం పదవి విరమణ సన్మానం



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 31 నేటి శుభోదయ: మాచర్ల పురపాలకసంఘం పారిశుధ్య విభాగానికి చెందిన ఉద్యోగులు శ్రీ తానికొండ సంతోషం, శ్రీమతి చెరుకూరి మైసమ్మ, శ్రీ బత్తుల రమణలు ఈ రోజు (31-12-2025) పదవీ విరమణ చేశారు. ఈ సందర్భరేగా మునిసిపల్ కార్యాలయంలో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ శ్రీ వేణు బాబు గారు పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భరేగా కమీషనర్ గారు మాట్లాడుతూ, తమ



విధి నిర్వహణలో అంకితభావంతో, నిజాయితీతో పనిచేస్తూ మాచర్ల పట్టణ పరిశుభ్రతకు వారు అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. వారి సేవలు మునిసిపాలిటీకే కాకుండా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడినవని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 31బీనేటి శుభోదయ: తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానంతో గుర్తింపు ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను వివరించి, స్థానిక సమస్యలను యాప్ ద్వారా పార్టీకి తెలియజేసిన బూత్, యూనిట్, క్లస్టర్, గ్రామ, వార్డు ఇంచార్జ్ లకు, నాయకులు, కార్యకర్తలకు బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భరేగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది జూలై మాసంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కార్యకర్తల సమిష్టి క ృషితో మాచర్ల నియోజకవర్గం టాప్ -5 లో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. పార్టీ ఉన్నతి కోసం పాటుబడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 116 మందికి పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సంతకం చేసి పంపిన ప్రశంస పత్రాలను కార్యక్రమంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు ఖబర్దార్




మంథని, డిసెంబర్-31, నేటిశుభోదయ: మంథని నియోజక వర్గం శాసనసభ్యులు ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా అనుచిత వాక్యలు చేసిన పుట్ట మధుకు వ్యతిరేకంగా మంథని, రామగిరి, కమాన్పూర్ ముత్తారం మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డా.బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు కొత్త శ్రీనివాస్, ఇనగంటి భాస్కరరావు,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,మాజీ కౌన్సిలర్ కొలిపాక సుజాత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, లద్నాపూర్ సర్పంచ్ రామచందర్రావు, సీనియర్ నాయకులు మహేశ్వరావు కోలేటి మారుతి మాట్లాడుతూ..... పుట్ట మధుకు రాజకీయ భిక్ష పెట్టింది దుద్దిళ్ళ కుటుంబం పుట్ట మధు నీ రాజకీయ చరిత్ర మా అందరికి తెలుసు నువ్వు ఏ స్థాయి నుంచి ఎలా ఎదిగావో ఏందనేది ఈ మంథని ప్రజలందరికీ తెలుసు నిన్ను శ్రీపాద రావు చేరదీసి నీకు రాజకీయ ఓనమాలు నేర్పి నిన్ను ఎంపీటీసీగా, జెడ్పిటిసిగా అనేక




పదవులు కట్టబెట్టి నిన్ను రాజకీయ నాయకుడిని చేసిన ఘనత స్వర్గీయ శ్రీపాద రావు ది దాన్ని గుర్తుపెట్టుకోవాలి.అలాంటి కుటుంబంపై స్థాయి మరిచి పుట్ట మధు పిచ్చి పట్టినట్లుగా మాట్లాడం తన అవివేకనికి నిదర్శనం, నువ్వు బహుజనవాదం, బహుజనవాదం అంటూ విర్రవీగుతున్నావ్ బహుజనులను ఎంతమందిని నువ్వు నాయకులు తయారు చేశావో అంబేద్కర్ సాక్షికి ప్రమాణం చేసి చెప్పాలని డిమాండ్ చేశారు. మా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడైనా, ఎన్నాడైనా ప్రెస్మీట్లో నీ యొక్క భార్యను గాని నీ బిడ్డను గాని నీ కొడుకును నీ అల్లుడు కుటుంబ సభ్యులను ప్రస్తావించామా అనేది గుర్తుంచుకోవాలని, రాజకీయాల్ని కుటుంబలను తీసుకురావద్దని హితవు పలికారు. శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం కు తెస్తున్న నిధులను వారు చేస్తున్న అభివ ృద్ధి ఓర్చుకోలేకుండ తనను మళ్ళీ వచ్చే ఎలక్షన్లో నియోజకవర్గం తప్పకుండ ఒడగొడతారన్న విషయం అర్థం చేసుకొని శ్రీధర్ బాబు వారి కుటుంబం పై అసభ్య పదజాలం వాడుతు వారి పై బురద చల్లడం జరుగుతుంది. ఇక పై శ్రీధర్ బాబు వారి కుటుంబం పై అనుచిత వాక్యాలు చేస్తే యావత్తు తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ, మంథని నియోజకవర్గం ప్రజలు చూస్తూ ఊరుకోరని పుట్ట మధును హెచ్చరిస్తూ పద్ధతి మార్చుకోక పోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. పదేపదే 40 సంవత్సరాలు బానిసలు బానిసలు అని మాట్లాడుతున్నావ్ పుట్ట మధు ఒకటి చెప్తున్నాం ఇక్కడి ప్రాంత ప్రజలు 40 సంవత్సరాల నుంచి ఎందుకు ఆ కుటుంబాన్ని గెలిపిస్తున్నారనేది నువ్వు యాది చేసుకోవాలి ఈ ప్రాంత అభివ ృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ రాత్రింబవళ్లు ఈ మారుమూల ప్రాంతానికి అభివ ృద్ధి చేయాలనే ఆకాంక్షతో మా నాయకుడు శ్రీధర్ బాబు క ృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో పుట్ట మధు నీ పుట్ట పలుగుడు ఖాయం. ఈ ప్రాంత ప్రజలందరూ నీకు బుద్ధి చెప్పి నీ తట్ట బుట్ట సదురుకొని ఈ మంథని ప్రాంతం నుంచి తరిమి కొడతారని హెచ్చరిస్తా ఉన్నాం. నీ పెళ్ళి ఎట్లా జరిగిందో అన్ని మాకు తెలుసు కదా,ఆనాడు ఏమి లేని నువ్వు వందల కోట్లు ఎలా సంపాదించావు వెంకటాపూర్లో వందల ఎకరాలు, ఫ్లాట్లు,కార్లు విలాసమైనంత భవనాలు ఎక్కడి నుండి వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో తెలంగాణ వచ్చిందని టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి అప్రజాస్వామ్యంగా రామ్ రెడ్డి కి దాదాపు పది సంవత్సరాలు పార్టీ నడిపించిన మీ కవితక్క దగ్గరకు డబ్బుల మూటలు పట్టుకెళ్ళి రాం రెడ్డికి రావాల్సినటువంటి సీటును తెలంగాణ సెంటిమెంటుతో తెచ్చుకుని గెలిచినా నువ్వు మాట్లాడుతున్నావా మధు అని ప్రశ్నించారు. నువ్వు పదే పదే శ్రీధర్ శ్రీధర్ అని ఏకవచనంతో మాట్లాడుతున్నావ్ నిన్ను అరె పుట్టమధు అనలేక కాదు మా నాయకుడు అందరితో మర్యాదగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని క్రమ పద్ధతిలో వెళ్లాలని సూచిస్తున్నారు.కాబట్టి మేము ఆగుతున్నాం. అదే మా యువ నాయకులు శ్రీను బాబు ఒక్క సైగ చేస్తే యూత్ కాంగ్రెస్ నాయకులు తరిమితరిమి కొడతారు అని గుర్తు పెట్టుకో మధు తస్మా జాగ్రత్త. ఈ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, చీమల దండులాగా ఏకమై, “మేము సైతం” అని చెప్పి, పుట్టలో వచ్చే పుట్ట నుండి పుట్టను పలగొట్టే విధంగా స్పందించేందుకు ఈ రోజు ఇక్కడికి వచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. చాలా సందరాలేలో నేను చెప్పినట్టేనీ పుట్ట పలుకుతుంది. రాబోయే రోజుల్లో ఆ పుట్ట పలగడం ఖాయం.నువ్వు ఈ ప్రాంతంలో పెట్టే బేడా చదురుకొని వెళ్లడం ఖాయం. అది గోతి ఎవరో తవ్వకోరునువ్వే తవ్వుకుంటున్నావు. ఆ గోతి నీ గోతిబీ కాలగరేలో కలిసిపోయే రోజులు దగ్గరపడ్డాయి.నువ్వు అనుచితంగా మాట్లాడుతూ మా నాయకుల గురించి వారి కుటుంబ సభ్యుల గురించి చరిత్ర తెలుసు అంటూ నువ్వు మాట్లాడే పద్ధతి ఏదైతే ఉందో, అది సంస్కారానికి విరుద్ధం. నువ్వు “అరే” అని మాట్లాడవచ్చు. మేము కూడా అలాగే మాట్లాడగలము. కానీ మాకు ఆ సంస్కృతి నేర్పలేదు. మా నాయకులు శ్రీధర్ బాబు అడుగుజాడల్లో నడుస్తున్నాము. మా అమ్మానాన్నలు గానీ, దుద్దిళ్ల కుటుంబం గానీ మాకు నేర్పిన సంస్క ృతిగౌరవం ఇవ్వడం, గౌరవం పొందడం. ఈ రోజు నియోజకవర్గ స్థాయిలో నీ ఇంటి పైన దాడి చేయడానికి కూడా చాలా మంది సిద్ధంగా ఉన్నారు. కానీ మా నాయకులు వద్దు అని వారించారు. వాడు తప్పు చేస్తే మనం తప్పు చేయాల్సిన అవసరం లేదని చెప్పి, శాంతిభద్రతలను కాపాడాలని మాకు హితబోధ చేశారు.అందుకే అంబేద్కర్ సాక్షిగా, నీకు బుద్ధి చెప్పడానికి ఈ రోజు ఇక్కడికి వచ్చాం.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎక్కడైనా “అరే తొరే” అనే పదాలు ఉన్నాయా? చూపించగలవా...? రాష్ట్ర స్థాయిలోనే కాదు, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా తిరిగి, తెలంగాణకు నిధులు తీసుకొచ్చి, కంపెనీలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ సమస్య తగ్గించేందుకు రోజుకు 20 గంటలు పని చేసే మా నాయకులు శ్రీధర్ బాబు ను నువ్వు “అరే తొరే” అని మాట్లాడే అర్హత నీకు లేదు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే పేరు నీ నోటి నుండి రావడానికి నువ్వు అర్హుడివి కాదు. ఇంకొకసారి మా నాయకుల కుటుంబం గురించి మాట్లాడితే అన్నీ బయటపెట్టే రోజు కూడా వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఇంకొకసారి అలాంటి మాటలు మాట్లాడితే, ముందు వరుసలో మా నాయకులే ఉంటారు. తరిమి కొడతారు. ఖబర్దార్ బిడ్డా ఇప్పటివరకు ఓపికతో, సహనంతో నిలబడ్డాము. ఆ ఓపికను పసికట్టుకొని మరీ మాట్లాడితే, ఫలితం వేరేలా ఉంటుంది అని స్పష్టం చేస్తున్నాం. ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాం.ఇంకొకసారి అవాకులు చవాకులు మాట్లాడితే ఖబర్దార్ బిడ్డా అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, సర్పంచులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,నూతన సర్పంచ్లు, బ్లాక్ కాంగ్రెస్,సీనియర్ కాంగ్రెస్,నాలుగు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు, దుద్దిళ్ళ కుటుంబ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

### లబ్దిదారులకు పింఛన్ లు పంపిణి.



శుభోదయ న్యూస్ వెలుగోడు నంద్యాల జిల్లా: పేదల సంక్షేమము కోసమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం మోతుకూరు, తిమ్మనపల్లె గ్రామాల్లో ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు.మోత్కూర్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కు టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.స్వయంగా లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి వారి బాగోగులు తెలుసుకున్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే కు త్రాగునీటి సమస్య ను తెలిపారు. రెండు రోజుల్లో సమస్య ను పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. తిమ్మనపల్లి గ్రామం లో నూతనంగా మంజూరు అయిన పింఛన్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఎన్నెం సుధాకర్ రెడ్డి, రామనాయుడు, ముడిమెని సుధాకర్ రెడ్డి ,మస్తాన్ రెడ్డి,అన్నారపు శేషిరెడ్డి , రఘుస్వామి రెడ్డి, అబ్దుల్ కలాం, భూపాల్ చౌదరి , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



పులిచెర్ల, డిసెంబర్ 31,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం ప్రజలకు ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి బుధవారం ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భరేగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు 2026వ సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, ఆకాంక్షలు, లక్ష్యాలు, విజయాలు సాధించాలన్నారు. యువకులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు.

## 36వ మండల పూజా మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లు వెంకట రమణారెడ్డి,ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 31 నేటి శుభోదయ: కామారెడ్డి లో,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన 36వ మండల పూజా మహెూత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించబడింది.ఈ పవిత్ర కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు



కాటిపల్లి వెంకటరమణారెడ్డి,నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు.ఈ సందర్భరేగా వారు మాట్లాడుతూ....అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి,ఐక్యత పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వామి భక్తులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు కాలాన్ని సద్వినియోగపర్చు కోవాలి

## నూతన సంవత్సరానికి ద్వారాలు తెరిచిన ' విజ్ఞాన్ '

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: కాలం ఎంతో విలువైనదని, విద్యార్థులు దాన్ని సద్వినియోగపరచుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ ఉదౌటించారు. ఇల్లెందులోని,13వ నెంబర్ బస్తీలో గల 'విజ్ఞాన్' విద్యాసంస్థలో బుధవారం జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ కాలం భగవత్ స్వరూపమని,అనంతమైనదని, ఇది ఒక జీవనదిలా నిరంతరం ప్రవహిస్తూ ఉంటుందని పేర్కొంటూ కాలం విలువకట్టటం అసాధ్యమని, ఒకసారి కోల్పోయిన కాలాన్ని తిరిగి పొందటం జరిగేపని కాదని పేర్కొంటూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ విద్యార్థులు నూతనోత్సాహంతో, శ్రద్ధగా విద్యనభ్యసించి పరీక్షల్లోనే కాకుండా జీవితంలో కూడా ఉన్నతదశకు చేరుకోవాలని ఆశించారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో ఇది దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో గొప్పవ్యక్తులు విద్యార్థిదశలో ఎంతో శ్రద్ధగా విద్యనభ్యసించి కాలాన్ని సద్వినియోగం చేసుకున్న వారేనని అన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ రానున్న కొత్త సంవత్సరం విద్యార్థులకు అదుతేధారణశక్తినీ, సకల సద్గుణాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థ కరెస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ పాతసంవత్సరపు అనుభవాలనుంచి నేర్చుకున్న పాఠాలు కొత్తసంవత్సరం లో స్ఫూర్తిని కలిగించి విద్యార్థులకు అన్నివిధాలా మేలు జరగాలని ఆకాంక్షించారు. ' గుడ్ బై ఓల్డ్ ఇయర్.. వెల్కమ్ న్యూ ఇయర్ ' అనే నినాదం తో అందరూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

# ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిచెందిన ఆంగ్ల నూతన సంవత్సరం

## జనవరి 1 , న్యూ ఇయర్స్ డే



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రతీ సంవత్సరం జనవరి 1 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే ఆంగ్లనూతన సంవత్సరం (ఇంగ్లీష్ న్యూ ఇయర్స్ డే ) ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని, ఈ నూతన సంవత్సరవేడుకల వెనుక కొన్ని వేల సంవత్సరాల చరిత్ర ఉందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. వాటి గురించి ఆయన ఈ పత్రికా ప్రతినిధి కి తెలిపిన వివరాల ప్రకారం క్రీస్తుపూర్వం 2000 లో అంటే సుమారు 4000 వేల సంవత్సరాలక్రితం నూతన సంవత్సరవేడుకలు పురాతన బాబిలోనియా లో ప్రారంభమయ్యాయి. అప్పట్లో మార్చినెలలో వసంతకాలం ప్రారంభసమయంలో వసంత విషవత్తు ( స్ప్రింగ్ ఈక్వినాక్స్ ) ' అకిటు ' అనే పేరుతో 11 రోజులపాటు ఈ పండుగను జరుపుకునేవారు. పంటలసాగు ప్రారంభానికి ఇది సూచికగా ఉండేది. పాత రోమన్ క్యాలెండరు లో కేవలం 10 నెలలు ( 304 రోజులు ) ఉండేవి. అప్పట్లో సంవత్సరం మార్చి నెలతో ప్రారంభమయ్యేది. అయితే కాలక్రమేణా మార్పులు జరిగాయి. క్రీ. పూ. 45 లో జూలియస్ సీజర్ ' జూలియన్ క్యాలెండరు' ను ప్రవేశపెట్టారు. ఆయన ' జానస్ ' అనే రోమన్ దేవుడి గౌరవార్థం జనవరిని మొదటి నెలగా ప్రకటించారు. ఈ దేవుడికి రెండుముఖాలు ఉంటాయి. ఒకటి గతాన్ని చూస్తే, మరొకటి భవిష్యత్తును చూస్తుంది. మధ్యయుగంలో క్రైస్తవమతం వ్యాప్తిచెందాక జనవరి 1 తేదీన కాకుండా మార్చి 25 లేదా డిసెంబర్ 25 న కొత్త సంవత్సరం జరుపుకునేవారు. 1582 లో పోప్ గ్రెగొరి XIII జూలియన్ క్యాలెండరులోని లోపాలను సరిదిద్ది గ్రెగోరియన్ క్యాలెండరు ను అమలులోకి తెచ్చారు. దీనిద్వారా జనవరి 1 వ తేదీ అధికారికంగా నూతన సంవత్సరదినం గా స్థిరపడింది. భారతదేశంలో జనవరి 1 నే కాకుండా ప్రాంతీయంగా మరియు ఖగోళశాస్త్రప్రకారం వేర్వేరు సమయాల్లో నూతనసంవత్సరాలు జరుపుకుంటారు. తెలుగుప్రజలు చైత్రమాసం మొదటిరోజున ( చైత్రశుద్ధ పాడ్యమి ) ఉగాదిని కొత్త సంవత్సరంగా జరుపుకుంటారు. ఇది వసంతఏలీఋతువు ప్రారంభసూచిక. నేడు ఆంగ్లసంవత్సరం ( ఇంగ్లీష్ న్యూ ఇయర్ ) ఒక అంతర్జాతీయపండుగగా మారింది. కొత్తసంవత్సరం కొత్త లక్ష్యాలు నిర్ధారించుకోవటం, కొత్త నిర?యాలు తీసుకోవటం ఒక ఆచారంగా మారింది. నూతన సంవత్సరం పాతజ్ఞాపకాలను వదిలి కొత్త ఆశలతో జీవితాన్ని ప్రారంభించే ఒక సుదినం.

# ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంబాల



నేటిశుభోదయ-గోకవరం.: కాకినాడ,తూర్పుగోదావరి జిల్లాలోని పలువురి,ప్రజాప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులను విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం కలిసి, నూతన సంవత్సర, మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డు అండ్ చైల్డ్ లేబర్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అనిమిరెడ్డి మాల కొండయ్య, కాకినాడ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీవత్సవాయ వరాల బాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్ లను అందజేశారు. వారికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రముఖులతో పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కర్రి మణికంత, అంబటి శ్రీను, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ పాల్గొన్నారు.







# మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన శ్రీరాములు

## మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు




మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మక్తగూడ సర్పంచ్ తో పాటు పాలకవర్గం

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 31 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మక్తగూడ గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు.బుధవారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో సర్పంచ్ బోకుల శ్రీరాములు పాలకవర్గంతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ..మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు శ్రీలత,మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలు శోభ,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,ఉప సర్పంచ్ ఎలుగని రాములు గౌడ్,వార్డ్ సభ్యులు బోకుల రాజు,రజిత,కట్న లావణ్య శ్రీను,రాందాస్ నాయక్, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు- బాలికల భవిష్యత్తు కు ప్రతిబంధకాలు

## కొణిజర్ల మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం

## ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్




ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: బాల్య వివాహాలు అనేవి బాలికల భవిష్యత్తుకు అడ్డుగోడలుగా నిలుస్తున్నాయని, అనాదిగా వస్తున్న ఇదురాచరానికి చరమగీతం పాడాలని కొణిజర్ల బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తనికెళ్ళ నందుగల బ్రౌన్స్ ఫార్మసీ కళాశాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు . కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూరా?దేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు . ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు జరుగుతుందని దానిలో భాగంగానే కొణిజర్ల మండలం లో బాల్య వివాహాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించడం , విద్యాసంస్థలు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం, జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున యువత ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని, కిశోర బాలికలకు , వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలను అందరికీ తెలియజేసి, నైపుణ్యం కలిగిన యువతను భారతదేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని తెలిపారు. బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలను చట్టపరంగా తీసుకునే చర్యలను తెలియజేయడం ద్వారా బాల్యవివాహాలను నిర్మూలించవచ్చు అని అన్నారు. వంద రోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారు లు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, బ్రౌన్స్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హనుమంతరావు అధ్యాపకులు డాక్టర్. పర్వీన్, రజనీకాంత్ కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో రాష్ట్రం ప్రశాంతం..

## రాష్ట్రంలో నేరాలు తగ్గాయి.....

## శాంతి భద్రతలు ప్రశాంతం...

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



నేటి శుభోదయ ప్రతినిధి అమరావతి డిసెంబర్ 31.: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు మూలస్తంభంలా నిలిచిన నాయకుడే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో శాంతి పద్ధతిలో ప్రశాంతంగా ఉన్నాయని. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చట్టవ్యవస్థను బలోపేతం చేస్తూ, పోలీసు వ్యవస్థను ఆధునీకరిస్తూ, ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ చంద్రన్న పాలన రాష్ట్రాన్ని మళ్లీ ప్రశాంతంగా మార్చిందని ఆయన తెలిపారు గత వైసిపి ప్రభుత్వంలో పెరిగిపోయిన నేరాలు ఇప్పుడు నియంత్రణలోకి వచ్చాయని, ఇది చంద్రబాబు దృఢ సంకల్పానికి నిదర్శనమని ఆయన కొనియాడారు రాష్ట్రంలో కూటమి పాలనలో రాష్ట్రంలో నేరాలు 5.5 శాతం తగ్గాయి, కేసులు నమోదు.. రాష్ట్రంలో 2023 -2024 నవంబర్ వరకు 1,10,111, 2024 - 2025 నవంబర్ వరకు 1,04,095 గతేడాదితో పోలిస్తే సుమారు 6,016 కేసులు తగ్గాయని ఆయన తెలిపారు నేరాలు తగ్గుదల..... మహిళలపై నేరాలు - 4శాతమని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు - 22.35 శాతం, (ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు గతేడాది 2,608 నమోదు కాగా, ఈ ఏడాది 2,025 రిజిస్టర్ అయ్యాయని ఆయన తెలిపారు నార్కొటిక్ కేసులు - 2 శాతం, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా కేసులు - 21.57శాతం, నేరాలు తగ్గిన జిల్లాలు తగాయాని..... శ్రీకాకుళం - 37.5శాతం కృష? 22.1శాతం, అనకాపల్లి18.7శాతం అల్లూరి17.9శాతం, ప్రకాశం, నంద్యాల - 16.3శాతం, నేరాలు జిల్లాలో ఆయన తెలిపారు అన్నమయ్య - 9.5 శాతం, కోనసీమ 8.5 శాతం , ఎస్సీ నెల్లూరు 7.8 శాతం, గుంటూరు- 6.5శాతం.తిరుపతి 6.5 శాతం, మహిళలపై నేరాలు తగ్గిన జిల్లాలు... కృష్ణ. అనకాపల్లి. ప్రకాశం. అల్లూరి సీతారామరాజు విశాఖ, మహిళలపై నేరాలు పెరిగిన జిల్లాలు.... నెల్లూరు విజయనగరం కడప గుంటూరు, టోక్యో కేసుల్లో ఆరుగురి మరణ శిక్ష 10 మందికి యావజ్జీవ శిక్షతో సహా మొత్తం 418 మందికి శిక్షలు పడ్డాయని ఆయన తెలిపారు విద్యాసంస్థల్లో 13.43 లక్షల మందికి సీయో రక్షణ నైపుణ్యం పైన శిక్షణ, ఫోరెన్సిక్ నివేదికలో నాణ్యత తో పాటు వేగం పెరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ శాంతి నిలయంగా మారిందని ఆయన తెలిపారు గత ప్రభుత్వంలో పెరిగిపోయిన అరాచకాన్ని పాటు అరికట్టి, ప్రజలకు భరోసా కల్పిస్తూ కూటమి పాలన రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో దూసుకుపోతుందని ఆయన తెలిపారు.

### కూటమిపాలనల్లో శాంతిభద్రతలు .....

రాష్ట్రం లో మహిళలపై నేరాలు నియంత్రణకు ప్రత్యేక చట్టాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడం, గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు ఏపీ యాంటీ నార్కొటిక్స్. టాస్క్ ఫోర్స్ ఈగల్ ఏర్పాటు, స్మోకింగ్ కట్టడికి చెక్క పోస్టులు విస్తరణ. గంజాయి డ్రగ్స్ మద్యం మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు మహిళల శీల హననం చేసే సోషల్ మీడియా పోస్టర్లపై కఠిన చర్యలు తీసుకోవటం, 24 /7 నిఘా నేరస్తుల గుర్తింపు, నేరాల తగ్గింపు, ఫేషియల్ రికగ్నిషన్ తో వేగంగా నేరస్తులను గుర్తింపు ద్వారా ప్రజా భద్రత పెంపు జిపిఎస్ రియల్ టైం ట్రాకింగ్ తో త్వరిత చర్యలు, మద్యం మాఫియా సిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు హై క్లిక్ కియోస్క్ లు ఏర్పాటుచేసి బాధితులు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నట్టు పాతర్ల రమేష్ తెలిపారు.

# అస్సాం బేకరి సమీపంలో వాహన దారులు పాదచారులు ఇబ్బందులు పట్టించుకొని మున్సిపల్ అధికారులు







నేటి శుభోదయ వికారాబాద్ 31 డిసెంబర్ : వికారాబాద్ పట్టణంలోని అస్సాం బేకరీ సమీపంలో ఉన్న డ్రైనేజ్ కాల్వపై పైకప్పు లేకపోవడం వలన వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే అనేక సార్లు వాహనదారులు ఆ కాల్వలో పడిపోవడం వంటి ప్రమాదాలు జరిగాయని స్థానికులు వాపోతున్నారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. మరోవైపు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరిగే సమయంలో మోరీలు పొంగి, డ్రైనేజ్ నీరు రహదారుల మీదుగా ప్రవహించడం వర్షపు వరదల్ని తలపిస్తున్న పరిస్థితిని తీసుకువస్తోంది. ఇది కేవలం వాహనదారులకే కాకుండా స్థానిక నివాసితుల ఆరోగ్యాన్ని కూడా ప్రమాదంలోకి నెట్టుతోంది. పట్టణంగా గుర్తింపు పొందిన వికారాబాద్‌లో, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం, గ్రామాల కన్నా వెనుకబడి ఉండటం స్థానికులను ఆవేదనకు గురిచేస్తోంది. పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకొని త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ వాసులు కోరుతున్నారు. పట్టణ అభివృద్ధి పేరుతో కేవలం పేరుకే మున్సిపాలిటీ ఉండకూడదని, బాధ్యతాయుతమైన పాలన ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఆదర్శ దంపతులుగా వర్ధిల్లండి ఆశీర్వదించిన ఎమ్మెల్యే

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 31 : తమ జీవితంలో ఆదర్శ దంపతులుగా వర్ధిల్లుతూ ఇతరులకు ఆదర్శప్రాయులుగా జీవించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతుల 21వ వివాహ వార్షికోత్సవ సందఠరేగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వివాహ వార్షికోత్సవ సందఠరేగా వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడు అన్యోన్యంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ సందర్భంగా దంపతులు ఇరువురు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్థానిక జర్నలిస్టు కె.పి, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి సీనియర్ జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్ శరత్ తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు,క్యాష్ సప్లై ఏజెన్సీలతో సమన్వయ,భద్రత సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 31 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలో ఇటీవల ఏటీఎం సెంటర్లలో,బ్యాంకలో జరుగుతున్న దొంగతనాల పై బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హల్ లో జిల్లా లోని అన్ని బ్యాంకు అధికారులతో,క్యాష్ సప్లై ఏజెన్సీ వారితో సమన్వయ,భద్రత సమీక్ష సమావేశం నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్., నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఇటీవల కొన్ని ఏటీఎం సెంటర్లలో దొంగతన ఘటనలు జరగడం పట్ల పోలీసు శాఖ తీవ్రంగా స్పందిస్తున్నది, ఏటీఎం సెంటర్ల బ్యాంకులలో ప్రజలు దాచుకొన్న డబ్బుల భద్రత విషయంలో బ్యాంకులు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ సందఠరేగా సీపీ తెలిపారు.ప్రతి ఏటీఎం సెంటర్‌లో పనిచేసే విధంగా సీసీటీవీ కెమెరాలు ఉండాలని,వాటి రికార్డింగ్ కనీసం 30 రోజులపాటు భద్రపరచాలని సూచించారు.అలాగే అలారం వ్యవస్థలు,సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు,సరైన లైటింగ్ వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.ఏటీఎం సెంటర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గుర్తించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని బ్యాంకు సిబ్బందికి సూచించారు.పోలీస్ శాఖ బ్యాంకుల సహకారంతో సమన్వయంగా పని చేస్తూ,సొసైటీకి నష్టం కలగకుండా ఇలాంటి నేరాలను పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమీషనర్ స్పష్టం చేశారు.క్యాష్ లోడింగ్ సమయంలో ఏటిఎమ్ స్థితి గతులు తప్పనిసరిగా చూడాలి.జిల్లాలో శాంతిభద్రతలు కాపాడటంలో బ్యాంకులు,పోలీస్ శాఖ పరస్పర సహకారం చాలా కీలకమని,ప్రజల ఆస్తి భద్రతే లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న బ్యాంకు అధికారుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి(అడ్మిన్)జి.బస్వా రెడ్డి,నిజామాబాదు ఏ.సి.పి రాజా వెంకట్ రెడ్డి,సైబర్ క్రైమ్ ఏ.సి.పి వై.వెంకటేశ్వర్ రావ్,ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్,నిజామాబాదు జిల్లా లోని అన్ని బ్యాంకు మేనేజర్ లు,నిజామాబాదు టౌన్ సి.ఐ. శ్రీనివాస్ రాజ్,నిజామాబాదు నార్త్ రూరల్ సి.ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ వార్డు విభజనను సరిచేయాలి



గజ్వేల్ నియోజకవర్గం 31 డిసెంబర్ 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇరవై వార్డుల విభజన విషయం గురించి గజ్వేల్లోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి గారికి వార్డుల ఓటర్లను పెంచి, ముంపు గ్రామాలను మునిసిపాలిటీలో కలపడం వలన పాత వార్డులు అన్ని చిన్నాభిన్నం అయిపోయాయను, గజ్వేల్ ఓటర్లను అయోమయంలో పడేసారని , దీనిని పూర్తిగా సరిచేసి ముంపు గ్రామాలను ప్రత్యేక వార్డులుగా విభజించాలని కోరుతూ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు, 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, జన సమితి కన్వీనర్ నీరుడు స్వామి, అలాగే వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు.

